క్లుప్తంగా

మల్లారంలో పుస్తకావిష్కరణ

భీమదేవరపల్లి: మండలంలోని మల్లారం గ్రామంలోని లక్ష్మీనర్సింహాస్వామి ఆలయంలో తారకనర్సింహాస్వామి శతకాన్ని సామాజిక సేవకురాలు కర్ణకంటి మంజులారెడ్డి ఆవిష్కరించారు. ఇది తన తండ్రి పద్మారెడ్డి రచించారు. ఇందులో చాడ సత్యనారాయణరెడ్డి, చాడ రవీందర్‌రెడ్డి, ఒద్దుల సంపత్, శివ తదితరులున్నారు.

షటిల్ టోర్నమెంట్

ఆత్మకూరు: మండలకేంద్రంలో ఏరుకొండ వెంకటమ్మ–రాములు, ఏరుకొండ సాంబయ్య జ్ఞాపకార్థం పీఏసీఎస్ చైర్మన్ ఏరుకొండ రవీందర్‌గౌడ్ షటిల్ టోర్నమెంట్ పోటీలు నిర్వహిస్తున్నారు. పోటీలను ఆయన శనివారం ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత క్రీడలపై ఆసక్తి పెంచుకోవాలన్నారు. చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ సన్మార్గంలో పయనించాలన్నారు.

కమిటీ ఎన్నిక



రాజు, అధ్యక్షుడు

దామెర: మండలంలోని టెంట్‌హౌజ్, డీజే యూనియన్ (జైశ్రీరామ్ అసోసియేషన్) నూతన కమిటీని మండల కేంద్రంలో శనివారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా పెంటరాజు, ప్రధాన కార్యదర్శిగా మాదారపు కిషన్, మంద లింగమూర్తి, ఉపాధ్యక్షుడిగా కోల నరేష్, కార్యదర్శిగా గోగ్గూర శ్రీనివాస్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈసందర్భంగా అధ్యక్షుడిగా ఎన్నికైన పెంట రాజు మాట్లాడుతూ టెంట్‌హౌజ్, డీజే నిర్వాహకులుగా తాము ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరిస్తానని అన్నారు. తన నియామకానికి సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.

పీఏసీఎస్ చైర్మన్‌కు సన్మానం



కమలాపూర్: కమలాపూర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పీఏసీఎస్) చైర్మన్ పేరాల సంపత్‌రావును మండలంలోని వంగపల్లికి చెందిన బీఆర్‌ఎస్ నాయకులు శనివారం శాలువాతో ఘనంగా సన్మానించి పుష్పగుచ్ఛం అందజేశారు. కమలాపూర్ పీఏసీఎస్ ధాన్యం కొనుగోళ్లలో ఈ ఏడాది కూడా జిల్లాలో మొదటి స్థానంలో ఉండటానికి చైర్మన్ సంపత్‌రావు ఎనలేని కృషి చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు ఆకునూరి సాంబయ్య, ఎలుకటి అనిల్, ఆకునూరి సారంగం, చిలువేరు రామస్వామి, వేల్పుల కుమారస్వామి, ఎలుకటి రామస్వామి, అంకిల్ల మాణిక్యం, రమేష్, కాంతారావు, నరేష్, సుధాకర్, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

చైర్మన్ కుర్చీలో ఎలా కూర్చోబెడతారు?

ఐనవోలు: ఐనవోలు శ్రీమల్లికార్జునస్వామి ట్రస్టు బోర్డు నియామకం అధికారిక ఉత్తర్వులు లేకుండా ప్రతిపాదిత సభ్యుడిని చైర్మన్ కుర్చీలో ఎలా కూర్చోబెడతారంటూ కాంగ్రెస్ మండల పార్టీ నాయకులు సమ్మెట మహేందర్, కూస చిరంజీవిరెడ్డి, కొత్తూరి సునీల్, రాకేష్‌రెడ్డి, మేటి చిరంజీవి, ఎండీ రహీంపాషా ప్రశ్నించారు. ఈ మేరకు శనివారం వారు పత్రికా ప్రకటన విడుదల చేశారు. అధికార పార్టీ అండదండలను చూసుకుని ఏం చేసిన చెల్లుతుందని అనుకుంటున్నారా.. అని వారిని ప్రశ్నించారు. ఆలయంలో రాజకీయ నాయకుల పెత్తనాలకు అడ్డుకట్ట వేయాలని, హైకోర్టు తీర్పును ఉల్లంఘిస్తున్న నాయకులు, అధికారులపై చర్య తీసుకోవాలని డిమాండ్ చేశారు.

విద్యుత్ కెపాసిటర్లు ఏర్పాటు చేసుకోవాలి



దామెర: రైతులు వ్యవసాయ బావుల వద్ద మోటర్లకు విద్యుత్ కెపాసిటర్లు ఏర్పాటు చేసుకోవాలని ఏఈ గుర్రం రమేష్ సూచించారు. మండల కేంద్రంతో పాటు కోగిల్వాయిలో రైతులకు అవగాహన శనివారం కల్పించారు. ఈసందర్భంగా ఏఈ మాట్లాడుతూ రబీ సీజన్‌లో విద్యుత్ వినియోగం అధికంగా ఉన్నందున మోటర్లకు కెపాసిటర్లు ఏర్పాటు చేసుకోవాలన్నారు. కెపాసిటర్లు ఏర్పాటు చేసుకోవడం వలన ట్రాన్స్‌ఫార్మర్లపై లోడుపడకుండావుండి, కాలిపోకుండా ఉంటాయని అన్నారు. మోటర్లు సైతం ఎక్కువగా వేడికాకుండా తక్కువ సమయంలో ఎక్కువ నీటిని తోడుతాయని వివరించారు. కెపాసిటర్లు అమర్చుకోవడం వలన నాణ్యమైన విద్యుత్ సరఫరా అవుతుందని వెల్లడించారు. ప్రతి 5 హెచ్‌పీ మోటర్‌కు 2కెవీఆర్, 7.5 హెచ్‌పీ మోటర్‌కు 3 కెవీఆర్ కెపాసిట్లు అమర్చుకోవాలని సూచించారు. ఈఅవగాహన కార్యక్రమంలో దళితబంధు చైర్మన్ గరిగె క్రిష్ణమూర్తి, ఉపసర్పంచ్ హింగె నాగేశ్వర్‌రావు, లైన్‌ఇన్‌స్పెక్టర్లు రవీందర్, వేణుగోపాల్, మనోహర్, కృష్ణ, హింగె మధుసూధన్, అనందరావు, రవీందర్, రవి ఉన్నారు.

ఘనంగా భోగి సంబురాలు



ధర్మసాగర్: దేవునూర్ గ్రామంలో ముగ్గులతో మహిళలు



పరకాల: మున్సిపల్ కార్యాలయం ముందు..



దామెర: సింగరాజుపల్లిలో ..

కమలాపూర్: కమలాపూర్ మండలవ్యాప్తంగా అన్ని గ్రామాల్లో శనివారం భోగి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. చిన్నాపెద్ద తారతమ్యం లేకుండా గ్రామకూడళ్లలో ఉదయాన్నే భోగి మంటల కార్యక్రమాలు నిర్వహించారు. భోగి సందర్భంగా మహిళలు ఇళ్ల ముందు అందమైన రంగవల్లులు అలంకరించి ఆవుపేడతో తయారు చేసిన గొరమ్మలు, నవధాన్యాలు పెట్టారు. అనంతరం ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు, యువకులు, మహిళలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

దామెర: మండలంలో భోగిపండుగ వేడుకలను శనివారం ఘనంగా జరుపుకున్నారు. మహిళలు ఉదయాన్నేలేచి ఇంటి ముందు ముగ్గులు వేసి తీరొక్క రంగులు అద్దడంతో గ్రామాల్లో నూతన శోభ సంతరించుకుంది. ఆవు పేడతో తయారు చేసిన గొరమ్మలను ముగ్గుల మధ్యలో పెట్టి పూలు, నవధాన్యాలు, రేగుపళ్లు పోసి సంప్రదాయ రీతిన భోగి మంటలు వేసి సందడి చేశారు. పండుగ నాడు చకినాలతో పాటు వివిధ రకాల పిండివంటలు చేశారు. పిల్లలు గాలి పటాలు ఎగరేస్తూ సందడిచేశారు. ల్యాదెళ్ల గ్రామంలో నిర్వహించిన క్రికెట్ పోటీలను ఎంపీపీ కాగితాల శంకర్ ప్రారంభించారు. సింగరాజుపల్లిలో నిర్వహించిన ముగ్గుల పోటీల్లో మొదటి బహుమతి ఉప్పుల స్వరూప, ద్వితీయ బహుమతి పోసాని స్వాతి గెలుపొందారు.

ధర్మసాగర్: మండలంలోని దేవునూర్ గ్రామంలో సర్పంచ్ చిర్ర కవితకుమార్ ఆధ్వర్యంలో శనివారం మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈసందర్భంగా ఈ పోటీలలో గెలుపొందిన మహిళలకు సర్పంచ్ నగదు బహుమతులతో పాటు, పోటీలలో పాల్గొన్న అందరికీ చీరలు పంపిణీ చేశారు.

ఎల్కతుర్తి: మండల ప్రజలు శనివారం భోగి పండుగను ఆనందోత్సవాల మధ్య జరుపుకున్నారు. మహిళలు ఉదయం నుంచే ముగ్గులు వేసి తీరొక్క రంగులు అద్దారు. ఆవుపేడతో తయారు చేసిన గొరమ్మలను పెట్టి పూలు, నవధాన్యాలు పోశారు. సంప్రదాయానికి ప్రతీకగా పలు గ్రామాల్లోని ప్రజలు భోగిమంటలు వేసి సందడి చేశారు.

నడికూడ: సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని మండలంలోని నర్సక్కపల్లి ఎంపీటీసీ బుర్ర దీప దేవేందర్ ఆధ్వర్యంలో శనివారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. అంజన, లక్ష్మి, మహేశ్వరీలు మొదటి మూడు స్థానాల్లో నిలిచి బహుమతులు అందుకున్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు జుంకజూము కుమారస్వామి, రాజు, తిరుపతి, శంకర్, సాంబరెడ్డి, విజేందర్, ప్రశాంత్, సురేందర్, రవీందర్, సుమన్, రాజిరెడ్డి, రాంప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

పరకాల: భోగి పండుగను పట్టణ ప్రజలు కుటుంబ సభ్యులతో సంబురంగా జరుపుకున్నారు. భోగి మంటలతో పాటు ప్రతి ఇంటిముందు రంగురంగుల ముగ్గులు వేసి ఆకట్టుకున్నారు. ప్రభుత్వ కార్యాలయాల ముందు సైతం రంగు రంగుల ముగ్గులు వెలిశాయి. పరకాల మున్సిపల్ కార్యాలయం ముందు మెప్మా సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది వేసిన ముగ్గులు ఆకట్టుకున్నాయి.



కమలాపూర్: ముగ్గులు వేస్తున్న మహిళ



దామెర: సకినాలు పోస్తున్న మహిళలు



పరకాలలో ఓ ఇంటిముందు..



ధర్మసాగర్: ముగ్గు వేస్తున్న చిన్నారి

భక్తులకు మొక్కల పంపిణీ



భక్తులకు మొక్కలు అందజేస్తున్న సురేందర్‌రెడ్డి

భీమదేవరపల్లి: మండలంలోని కొత్తకొండ వీరభద్ర స్వామి జాతరలో వృక్షప్రసాద దాత, బీజేపీ నాయకుడు జన్నపురెడ్డి సురేందర్‌రెడ్డి భక్తులకు వృక్షప్రసాదం పేరిటా మొక్కలు పంపిణీ కార్యక్రమాన్ని శనివారం ప్రారంభించారు. ఈసందర్భంగా సురేందర్‌రెడ్డి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గత ఆరేళ్లుగా జాతరలో వృక్షప్రసాదం అనే కార్యక్రమాన్ని చేపట్టి భక్తులకు ఉచితంగా మామిడి, జామిడి, ఉసిరి తదితర పళ్ల మొక్కలను పంపిణీ చేస్తున్నట్లు వివరించారు. ఈసందర్భంగా భక్తులు మొక్కల కోసం క్యూకట్టారు. కాగా మండలంలోని కొత్తకొండ జాతరకు మాజీ ఎమ్మెల్యేలు ఎం.ధర్మారావు, కొండేటి శ్రీధర్ వీరభద్రస్వామి, భద్రకాళి అమ్మవార్లను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇందులో బీజేపీ నాయకులు పైడిపల్లి పృథ్వీరాజు, మాచర్ల కుమారస్వామి తదితరులున్నారు.

అన్నదానం గొప్పది

హసన్‌పర్తి: అన్ని దానాల్లో అన్నదానం చాలా గొప్పదని వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ చకిలం రాజేశ్వర్‌రావు అన్నారు. వాసవి మహిళా క్లబ్ సభ్యురాలు నాగమల్ల రోజా జయంతిని పురస్కరించుకుని మానసిక దివ్యాంగుల కేంద్రంలో శనివారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జన్మదినాలు, జయంతులు, వివాహోత్సవ కార్యక్రమాలను మానసిక దివ్యాంగుల మధ్య జరుపుకోవాలని సూచించారు. కార్యక్రమంలో వాసవి క్లబ్ డిస్ట్రిక్ట్ చైర్మన్ నాగమల్ల సుధీర్, రవీందర్, వనమాల, నిర్వాహకురాలు సుజాత పాల్గొన్నారు.

వైభవంగా గోదాదేవి కల్యాణం



కమలాపూర్: కల్యాణంలో పాల్గొన్న భక్తులు



ఆత్మకూరులో..

కమలాపూర్: మండలంలోని శనిగరంలో శ్రీ వేణుగోపాలస్వామి ఆలయం, ఉప్పల్‌లో శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయం, కమలాపూర్‌లో శ్రీసీతారామచంద్ర స్వామి ఆలయంలో సంక్రాంతి, ధనుర్మాసం సందర్భంగా శనివారం గోదాదేవి, రంగనాయకుల స్వామి కల్యాణం వైభవంగా నిర్వహించారు. భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి గోదాదేవి, రంగనాయకుల స్వామి కల్యాణ మహోత్సవాన్ని కనులారా తిలకించారు. ఈ కల్యాణ మహోత్సవంలో ఎంపీపీ తడక రాణి, ఆలయ అర్చకులు శ్యాంసుందరాచార్యులు, శ్రీనివాసాచారి, పరాశరం సత్యనారాయణాచార్యులు, రామాచార్యులు, రాఘవాచార్యులు, కృష్ణమాచార్యులు, హరీషాచార్యులు, లక్ష్మణాచార్యులు, గ్రామస్తులు హరింపాల్‌రెడ్డి, గోపాలరావు, దూడ రమేష్, పూజారి రమేష్, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

ఆత్మకూరు: మండలకేంద్రంలోని శ్రీవేణుగోపాల స్వామి ఆలయంలో శుక్రవారం రాత్రి గోదాదేవి కల్యాణం కన్నుల పండువగా జరిగింది.యాజ్ఞికులు ఆరుట్ల శ్రీనివాసాచార్యులు వేదమంత్రోచ్ఛరణల మధ్య కల్యాణం జరిపించారు. భక్తులు అధికసంఖ్యలో పాల్గొని కల్యాణాన్ని వీక్షించారు. శ్రీవేణుగోపాలస్వామి భజనమండలి భక్తులు సంకీర్తనలతో స్వామివారిని కీర్తించారు. శ్రీవేంకటేశ్వరస్వామి శరణాగతి దీక్షాధారులు దీక్ష విరమణ చేశారు. ఆలయఅర్చకులు ఆరుట్ల మాధవమూర్తి ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో వేదపండితులు ఆరుట్ల కేశవమూర్తి, టింగిలికారి సత్యనారాయణ, పరికిరాల వాసు, మునుకుంట్ల సతీష్, నాగబండి శివప్రసాద్, పీఏసీఎస్ చైర్మన్ ఏరుకొండ రవీందర్ గౌడ్, పర్వతగిరి రాజు, పాపని రవీందర్, భిక్షపతి, రాసమల్ల రామకృష్ణ, రాజు, విష్ణు, సందీప్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

శాయంపేట: మండల కేంద్రంలోని శ్రీశివమార్కండేయ వెంకటేశ్వరస్వామి ఆలయ సముదాయాలలో శనివారం గోదాదేవి రంగనాయకుల కల్యాణ మహోత్సవాన్ని శనివారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఆలయ అర్చకులు మార్త రాజకుమార్, తాటి రమేష్, చిందం కరుణాకర్ మహోత్సవాన్ని కన్నుల పండువగా నిర్వహించారు. ఈవేడుకల్లో మాజీ స్పీకర్ ఓఎస్డీ, రిటైర్డ్ కాకతీయ యూనివర్సిటీ ప్రొఫెసర్ గడ్డం భాస్కర్, ప్రభుత్వ హైకోర్టు న్యాయమూర్తి, మామిడి రూపేందర్, సీఐ శ్రీనివాసరావు, ఎస్సై ఇమ్మడి వీరభద్రరావు, సర్పంచ్ కందగట్ల రవి, సీపీఐ జిల్లా కన్వీనర్ వంగరి సాంబయ్య, గ్రామస్తులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

మల్లన్న పాదాలను దర్శించుకుంటున్న భక్తులు



అభిషేకం చేస్తున్న భక్తులు

ఐనవోలు: మండలంలోని సింగారం గ్రామంలో ఉన్న మల్లన్న పాదాలను భక్తులు దర్శించుకుంటున్నారని ఐనవోలు దేవస్థానం మాజీ డైరెక్టర్ సోనబోయిన సతీష్ అన్నారు. సింగారం గ్రామంలో కాకతీయులు నిర్మించిన మట్టికోట దగ్గర శ్రీమల్లికార్జున స్వామి పాదాలు ఉండగా శనివారం పాలతో అభిషేకం చేయడంతో పాటు ప్రత్యేక పూజలు చేసారు. సతీష్ మాట్లాడుతూ పాదాలను దర్శించుకోవడానికి ఇతర ప్రాంతాల భక్తులు పెద్దసంఖ్యలో హాజరవుతారన్నారు. పాదాల దగ్గర మొక్కుకుంటే కోరిన కోరికలు తీరుతాయని భక్తుల విశ్వాసం అని చెప్పారు. రాష్ట్ర హిందూ పరిషత్ అధ్యక్షుడు మండల భూపాల్, పూల రాజు, ఇట్టబోయిన కుమారస్వామి, పసరకొండ చందు, వంశీ పాల్గొన్నారు.

క్రీడల్లో రాణిస్తే ఉజ్వల భవిష్యత్



పరిచయం చేసుకుంటున్న రవి, బాషుమియా

మామునూరు: యువత చదువుతోపాటు క్రీడల్లో రాణిస్తే ఉజ్వల భవిష్యత్ ఉంటుందని సీపీఐ జిల్లా కార్యదర్శి మేకల రవి, జిల్లా సహాయ కార్యదర్శి షేక్‌బాషుమియా సూచించారు. వరంగల్ మార్కండేయ నగర్‌లో సీపీఐ నగర శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మండల స్థాయి క్రికెట్ పోటీలను శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయన్నారు. క్రీడాకారులను పోత్సహించేందుకు క్రీడా పోటీలను నిర్వహించడం అభినందనీయమన్నారు. ప్రతిభ ఉన్న వారిని ప్రోత్సహించాల్సిన బాధ్యత తామందరిపై ఉందని గుర్తుచేశారు. కార్యక్రమంలో సీపీఐ నాయకులు దండు లక్ష్మణ్, బుస్స రవీందర్, రాజు, ఎండి అక్బర్‌పాషా, ల్యాదల్ల శరత్, ఎండి.యాకూబ్, కేశపాక మోహన్, జన్ను రాజు తదితరులు పాల్గొన్నారు.

మైలారు దేవుడి.. బండారి పండుగ



దప్పుచప్పుళ్ల మధ్య శివసత్తుల పూనకాలు..



మొక్కులు చెల్లిస్తూ..



ఆలయానికి బోనాలతో తరలివస్తూ..



గాజులు కొనుగోలు చేస్తున్న మహిళ



బోనం సమర్పించేందుకు క్యూలో వేచిఉన్న భక్తులు

ఐనవోలు మల్లన్న జాతర జనసంద్రమైంది. శనివారం భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి మొక్కులు చెల్లించుకున్నారు. ఈక్రమంలో ఆలయ ఆవరణం భక్తులతో కిక్కిరిసిపోయింది. శివసత్తుల పూనకాలు, బోనాలతో సందడి వాతావరణం నెలకొంది.మహిళలు స్థానికంగా లభించే వస్తువులను కొనుగోలు చేశారు

–ఐనవోలు

‘హాత్ సే హాత్’ యాత్రను విజయవంతం చేయాలి



కాంగ్రెస్ పార్టీలో చేరిన రాజుకు పార్టీ కండువా కప్పుతున్న గండ్ర సత్యనారాయణ

శాయంపేట: పీసీసీ ఆధ్వర్యంలో ఈనెల 26న ప్రారంభమయ్యే హాత్‌సేహాత్ జోడో యాత్రను విజయవంతం చేయాలని టీపీసీసీ సభ్యుడు, భూపాలపల్లి నియోజకవర్గ ఇన్‌చార్జ్ గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. శనివారం మండలపార్టీ కార్యాలయంలో హాత్‌సేహాత్ జోడో యాత్ర సన్నాహక సమావేశాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని కేంద్రంలో, రాష్ట్రంలో అధికారంలోకి తీసుకురావాలని ఉద్దేశ్యంతో ఈయాత్ర చేస్తున్నట్లు తెలిపారు. ఏఐసీసీ ఇచ్చిన పిలుపు మేరకు జనవరి 26 నుంచి ప్రతి ఇంటికి రాహుల్‌గాంధీ ఇచ్చిన సందేశాన్ని తీసుకెళ్తూ, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాలను ప్రజలకు వివరించాలన్నారు. అదే విధంగా ఆరేపల్లి గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్ నాయకులు కుసుంబ రాజు గండ్ర సత్యనారాయణ సమక్షంలో పార్టీలో చేరగా పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈకార్యక్రమంలో చింతల భాస్కర్, దుబాసి కృష్ణమూర్తి, నిమ్మల రమేష్, రవి, మార్కండేయ, లక్ష్మీనారాయణ, రఫీ, రాజు, కట్టయ్య, రాజేందర్, కుమారస్వామితో పాటు తదితరులు పాల్గొన్నారు.

జాతరకు గట్టి బందోబస్తు

● పరకాల ఏసీపీ శివరామయ్య



ఏర్పాట్లు పరిశీలిస్తున్న ఏసీపీ శివరామయ్య

దామెర: ఊరుగొండ శ్రీలక్ష్మీనరసింహస్వామి జాతరకు గట్టి బందోబస్తు ఏర్పాటు చేయనున్నట్లు పరకాల ఏసీపీ జూపల్లి శివరామయ్య అన్నారు. శనివారం జాతర ఏర్పాట్లను ఏసీపీ పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 15 నుంచి 17 వరకు లక్ష్మీనరసింహస్వామి జాతర వచ్చే భక్తుల సౌకర్యార్థం అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. స్వామి వారి దర్శనం కోసం వచ్చే వారికోసం క్యూలైన్లు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. వాహనాల పార్కింగ్ కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు పేర్కొన్నారు. జాతరలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. పోలీస్ ఔట్‌పోస్టు ఏర్పాటు చేసి, జాతర పూర్తి అయ్యే వరకు 24 గంటలు భక్తులకు పోలీసులు సేవలందించేందుకు సిద్ధంగా ఉంటారని అన్నారు. ఆయన వెంట పరకాల రూరల్ సీఐ శ్రీనివాసరావు, దామెర, శాయంపేట్ ఎస్సైలు అనిల్‌కుమార్, వీరభద్రం, సర్పంచ్ గోగుల సత్యనారాయణ రెడ్డి, ఆలయ అర్చకులు శ్రీనివాసచార్యులు ఉన్నారు.

పేదల ఆకలి తీర్చిన ఘనత ఎఫ్‌సీఐది



మాట్లాడుతున్న అంపశయ్య నవీన్

కాజీపేట: దేశంలోని పేదల ఆకలి తీర్చిన గొప్ప చరిత్ర భారత ఆహార సంస్థ (ఎఫ్‌సీఐ)కి ఉందని ప్రముఖ రచయిత అంపశయ్య నవీన్ కొనియాడారు. కాజీపేట ఎఫ్‌సీఐ 59వ ఆవిర్భావ దినోత్సవాన్ని జిల్లా కార్యాలయం ఆవరణలో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎఫ్‌సీఐ అధికారులతో కీర్తి పురస్కార అవార్డు గ్రహీత నాగిళ్ల రామశాస్త్రి, అంపశయ్య నవీన్ కలిసి మొక్కలు నాటారు. కార్యక్రమంలో వరంగల్ డివిజనల్ మేనేజర్ శ్రీప్రఖర్ వర్మ, ఏజీఎం సుస్మిత చక్రవర్తి, అడ్మిన్ సెక్షన్ అధికారి వేణు, డిపో మేనేజర్లు రావుల నర్సింహరెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, శ్రీకాంత్‌కుమార్, ధీరజ్, వినోద్‌కుమార్ రెడ్డి, అజ్మీరా జగ్గనాయక్, ఎఫ్‌సీఐ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.